## క్లుప్తంగా

### చట్టసభల్లో ఓబీసీ మహిళలకు రిజర్వేషన్ కల్పించాలి



**తెయూ(డిచ్‌పల్లి):** చట్టసభల్లో అమలు చేయనున్న మహిళా రిజర్వేషన్ బిల్లులో ఓబీసీ మహిళలకు రిజర్వేషన్ కోటా కల్పించాలని భారతీయ ఛత్రపతి పూలే జాగృతి వ్యవస్థాపక సభ్యుడు, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్య దర్శి చాదల్ లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. తెయూ క్యాంపస్‌లో శనివారం ఆయన మాట్లా డుతూ.. 2023లో తీసుకువచ్చిన మహిళా చట్ట సభ రిజర్వేషన్ బిల్లులో ఓబీసీ మహిళలకు కోటాను కేటాయించకపోవడం శోచనీయమ న్నారు. తక్షణమే ఓబీసీ మహిళా కోటాను 2024 పార్లమెంట్ ఎన్నికల్లోనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు ప్రసాద్, దినేష్, సుమలత, సంతోషిణి, లావ ణ్య, గీత, జ్యోతిక తదితరులు పాల్గొన్నారు.

### ‘వీసీ’ని సస్పెండ్ చేయాలి



**తెయూ(డిచ్‌పల్లి):** మాదిగ విద్యార్థి సమాఖ్య (ఎంఎస్‌ఎఫ్) జాతీయ మహాసభ నిర్వహిం చుకునేందుకు అనుమతి నిరాకరించిన ఆచార్య నాగార్జున యూనివర్సిటీ(ఏఎన్‌యూ) వీసీ రాజశేఖర్‌ను ప్రభుత్వం సస్పెండ్ చేయాలని తెయూ ఎంఎస్‌ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు తెయూ ఎంఎస్‌ఎఫ్ అధ్య క్షుడు దినేష్‌మాదిగ అధ్యక్షతన శనివారం ధర్నా నిర్వహించారు. నాయకులు మురళీకృ ష్ణ, కనక ప్రమోద్, రమణ, సైమన్ పాల్, విద్యార్థులు పాల్గొన్నారు.

### యోగా వర్క్‌షాప్ ప్రారంభం



**నిజామాబాద్‌రూరల్:** సారంగాపూర్‌లోని బీఈడీ కళాశాలలో యోగా వర్క్‌షాప్‌ను ప్రిన్సి పల్ సాయిలు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. నిజామాబాద్ యోగా సిద్ధిరాములు, అతని తనయుడు శ్రావ ణ్ యోగా గురించి విద్యార్థులకు బోధించి, ఆసనాలు చేయించారు. అనంతరం శ్రవణ్‌ను అధ్యాపకులు, ప్రిన్సిపాల్ సన్మానించారు.

### నూతన కార్యవర్గం ఎన్నిక



**నిజామాబాద్‌నాగారం:** జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం నగర కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బురుగుల వినోద్, పట్టణ అధ్యక్షుడిగా ధాత్రిక రతన్, ఉపాధ్యక్షులుగా కరిపె గుండాజి శ్రీనివాస్, పద్మ సుభాష్, సెక్రె టరీగా నేరెళ్ల శ్రీనివాస్‌గౌడ్, మోతి రవి, ఆర్గనై జింగ్ సెక్రెటరీగా కోటేష్ ఎన్నికయ్యారు. వీరికి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పోతనకర్ లక్ష్మీనారా యణ, జిల్లా అధ్యక్షుడు కేంపుల నాగరాజు, రాష్ట్ర నాయకులు రేవంత్, జిల్లా ప్రధాన ఎనుగందుల మురళి నియామక పత్రాలు అం దజేశారు. నాయకులు శ్రీనివాస్ గౌడ్, ప్రవీణ్ కుమార్, సందీకర్ తదితరులు ఉన్నారు.

### ధర్నాను జయప్రదం చేయండి

**ఖలీల్‌వాడి:** నగరంలోని కలెక్టరేట్ ఎదుట రేపు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో చేపట్టనున్న రైస్ మిల్ ఇండస్ట్రీలో పనిచేస్తున్న ఆపరేటర్లు, హెల్పర్ల ధర్నాను జయప్రదం చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి ఓమయ్య అన్నారు. నగరం లోని ఏఐటీయూసీ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. జిల్లా రైస్ మిల్ ఇండస్ట్రీలో ఆపరేటర్లుగా పనిచేస్తున్న కార్మికుల గత వేతన ఒప్పందం అక్టోబర్ 31తో ముగిసిందని నవంబర్ ఒకటో తేదీ నుంచి నూతన వేతనాలు అమలులోకి రావాల్సి ఉన్నాయని కానీ ఎన్నిసార్లు యాజమాన్యానికి విన్నవించిన స్పందించకపోవడంతో ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి అనిల్, నాయకులు రమేష్, జాఫర్, సాయిలు, లాయక్, ప్రసాద్, తిరుపతిరెడ్డి, గంగాధర్ పాల్గొన్నారు.

### ‘అర్చరీ మీటింగ్’లో సంజీవరెడ్డి

**నిజామాబాద్‌నాగారం:** ఢిల్లీలో శనివారం జరి గిన అర్చరి ఫెడరేషన్ ఆఫ్ ఇండియా మీటిం గ్‌కు నిజామాబాదు అర్చరీ అసోసియేషన్ అధ్యక్షుడు, రాష్ట్ర అర్చరి అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఈగ సంజీవరెడ్డి హాజరయ్యారు. ఫెడరేషన్ ఎన్నికలు ఏకగ్రీవం అయ్యేందుకు మీటింగ్‌లో చర్చించినట్లు అయన తెలిపారు. అలాగే అంతర్జాతీయ స్థాయిలో రానిస్తున్న క్రీడాకారులకు అభినందనలు తెలిపారు. ఫెడరేషన్ అధ్యక్షుడు, కేంద్రమంత్రి అర్జున్ ముండా, ఢిల్లీ బీజేపీ అధ్యక్షుడు ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి సచిదేవ్, హైద్రాబాద్ అసోసి యేషన్ కార్యదర్శి అరవింద్ పాల్గొన్నారు.

# మినీ ట్యాంక్‌బండ్ పనుల్లో జాప్యం!

- మాధవనగర్ చెరువు వద్ద ఏడాది క్రితం పనులు ప్రారంభం
- ఇప్పటికీ పూర్తికాని వైనం



మాధవనగర్‌లో అసంపూర్తిగా నిలిచిపోయిన ట్యాంక్‌బండ్ పనులు

**నిజామాబాద్ సిటీ:** నగరశివారులోని మాధవనగర్ చెరువు వద్ద చేపట్టిన మినీ ట్యాంక్‌బండ్ పనులు అటకెక్కాయి. ప్రజల సౌకర్యార్థం గత ప్రభుత్వం ఏడాదిన్నర క్రితం చెరువు వద్ద పనులు మొదలుపె ట్టింది. అప్పటి ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ చెరువు సుందరీకరణ పనులు చేపట్టాలని మున్సిపల్ కమి షనర్, ఇంజనీర్ అధికారులతో మాట్లాడి రూ.26 లక్షలు కేటాయించారు. దీంతో గ్రామస్తులు సం తోషం వ్యక్తం చేయగా, మినీ ట్యాంక్‌బండ్‌గా మార్చేందుకు తమ వంతు సహకారం అందించేం దుకు గ్రామస్తులు కొందరూ ముందుకువచ్చారు. కానీ అసంపూర్తి పనులతో చెరువు చెత్తాచెదారంతో నిండిపోతూ కళాహీనంగా కనబడుతోంది. అయినా ప్రజాప్రతినిధులు, అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

**ఆదిలోనే అడ్డంకులు..**

మినీ ట్యాంక్‌బండ్ పనులను చేపట్టిన కాంట్రాక్టర్‌కు ఆదిలోనే అడ్డంకులు మొదలయ్యాయి. చెరువు కట్టను వెడల్పు చేసేందుకు మొరం వేసే పనులు మొదలుపెట్టగా చెరువులో చేపలు పట్టేవారు పను లను అడ్డుకున్నారు. మా జీవనాధారమైన ఈ చెరు వులో ఎటువంటి అభివృద్ధి పనులు చేపట్టకూడదని ఏకంగా కోర్టు నుంచి ఆర్డర్ తీసుకురావటంతో పనులు నిలిచిపోయాయి. చెరువు కట్టను వెడల్పు చేసేందుకు కొంత మొరంను చెరువు కట్టపై పోసి కొంతవరకు వెడల్పు చేసి పనులను నిలిపివేశారు. ప్రస్తుతం కోర్టులో కేసు నడుస్తోంది. ఈ చేపలు పట్టే వారితో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తేగాని సుం దరీకరణ పనులు పూర్తయ్యేలాలేవు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి, పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

### వివాదాన్ని పరిష్కరించాలి..



మాధవనగర్ చెరువు మినీ ట్యాంక్‌బండ్ పనుల వివాదం కోర్టులో ఉంది. చెరువులో ఎటువంటి పనులు చేపట్ట రాదని కోర్టు నుంచి ఆర్డర్ తీసు కువచ్చారు. ఈ పనులు ముం దుకుసాగాలంటే చెరువులో చేపల పెంపకం చేప ట్టిన వారితో సమస్యను పరిష్కరించుకోవాల్సి ఉం ది. ప్రజాప్రతినిధులు, అధికారులు చొరవ తీసుకుని వారితో మాట్లాడితే సమస్య పరిష్కారం అవుతుంది. –నాగేశ్వర్‌రావు, సొసైటీ చైర్మన్

### ఎవరూ పట్టించుకోవడం లేదు..



మాధవనగర్ చెరువును ఎప్పు డో అభివృద్ధి చేయాల్సి ఉంది. ప్రజాప్ర తినిధులు, అధికారు లు మారుతున్న ఎవరూ పట్టించుకోవటంలేదు. ఇప్పటికైనా దృష్టిసారించాలి. ఈ చెరు వును జనాలు చూస్తే ఆహ్లాదకరంగా ఉండాలి. మినీ ట్యాంక్‌బండ్ పనులు పూర్తయితే చెరువు మధ్యలో ప్రఖ్యాత సినీనటుడు,మాజీ సీఎం ఎన్టీఆర్ విగ్ర హం పెట్టేందుకు గ్రామంతరపున సిద్ధంగాఉన్నాం. –శివరామకృష్ణ ప్రసాద్, రామాలయం కమిటీ బాధ్యుడు

### పనులు వెంటనే చేపట్టాలి..



మాధవనగర్ చెరువు మినీ ట్యాంక్‌బండ్ పనులు నిలిచిపోవటం తో చెరువు మరింత అధ్వానంగా తయార యింది. చెరువులో పూడిక తీసే పనులు మొదలుపెట్టాలి. చెరువు చుట్టూ కట్టలపై అందమైన గార్డెన్‌ను ఏర్పాటు చేసి బెంచీలను పెడితే ప్రజలకు ఎం తో ఉపయోగంగా ఉంటుంది. –మండల శ్రీనివాస్‌రావు, మాధవనగర్

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు



ధర్పల్లిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే భూపతిరెడ్డి



నడిపల్లి గ్రామంలో..

- రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి
- పలు గ్రామాల్లో కొనసాగిన ‘ప్రజాపాలన’

**ధర్పల్లి:** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభయ హస్తం ఆరు గ్యారంటీల పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేస్తామని రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా రజక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. అనం తరం ప్రజాపాలన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రజా పాలన దరఖాస్తులను పారద ర్శకంగా పరిశీలించి పార్టీలకు, కులమతాలకు అతీ తంగా ప్రభుత్వం లబ్ధిదారులను ఎంపిక చేయను న్నట్లు తెలిపారు. అనంతరం వైద్యశాఖ అధికారు లతో కలిసి వంద పడకల ఆస్పత్రికి కేటాయించిన స్థలాన్ని పరిశీలించారు. వంద పడకల ఆసుపత్రి నిర్మాణానికి గత ప్రభుత్వం 2ఎకరాలు కేటాయిం చిందని, ఆస్పత్రి భవనాల నిర్మాణ నమూనా ప్రకారం 3ఎకరాల స్థలం అవసరం ఉందని ఎమ్మె ల్యేకు అధికారులు విన్నవించారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే పాత ఆస్పత్రి భవనాలను తొలగించి అక్కడే 100 పడకల ఆసుపత్రి నిర్మా ణాన్ని చేపట్టే విధంగా ప్రణాళికను సిద్ధం చేయాల ని, 30 పడకల ఆస్పత్రిని తాత్కాలికంగా ఖాళీగా ఉన్న ప్రభుత్వ భవనాలకు తరలించాలని అధికారు లను ఆదేశించారు. నాయకులు ఆర్మూర్ బాలరాజ్, భాస్కర్ రెడ్డి, మనోహర్ రెడ్డి, మిట్టపల్లి గంగారెడ్డి, ఇమ్మడి గోపి, ఎంపీపీ సారిక హనుమంతురెడ్డి, మండల ప్రత్యేక అధికారి నాగరాజు, తహ సీల్దార్ మాలతి, ఎంపీడీవో లక్ష్మణ్ పాల్గొన్నారు.

**డిచ్‌పల్లి:** రాష్ట్ర ప్రభుత్వం గత నెల 28న చేపట్టిన తొలివిడత ప్రజాపాలన కార్యక్రమం శనివారం ము గిసింది. మండలంలో 34 గ్రామ పంచాయతీలకు గానూ ప్రజాపాలన ముగిసే సరికి మొత్తం 18,090 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీవో టీవీఎస్ గోపిబా బు, తహసీల్దార్ రాజేందర్ తెలిపారు. దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియను వారు పర్యవేక్షించారు.

## తప్పుల్లేకుండా వివరాలు పొందుపర్చాలి

- నిజామాబాద్ ఆర్డీవో రాజేంద్రకుమార్



ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను పరిశీలిస్తున్న ఆర్డీవో

**మోపాల్(నిజామాబాద్‌రూరల్):** ప్రజాపాలన అభ యహస్తం దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదు ప్రక్రి యలో తప్పులు లేకుండా చూడాలని నిజామాబాద్ ఆర్డీవో రాజేంద్రకుమార్ సిబ్బందికి సూచించారు. మోపాల్‌లోని మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఆయన దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను పరిశీలించారు. ఈసందర్భంగా వివ రాలను డేటా ఎంట్రీ ఆపరేటర్లను అడిగి తెలుసుకు న్నారు. అనంతరం ఆర్డీవో మాట్లాడుతూ డేటా ఎం ట్రీలో ఎలాంటి తప్పులకు ఆస్కారమివ్వకుండా జాగ్రత్తగా నమోదు చేయాలన్నారు. ఏమైనా సమ స్యలు తలెత్తితే తమ దృష్టికి తీసుకురావాలని పేర్కొ న్నారు. తహసీల్దార్ ఖాజా ఖుద్బుద్దీన్, డీటీ మునీ రుద్దీన్, ఎంపీవో ఇక్బాల్, సిబ్బంది ఉన్నారు.

## ఆధ్యాత్మికం

### అయోధ్య అక్షింతల పంపిణీ



**సిరికొండ:** మండలంలోని కొండాపూర్, న్యావనం ది, మైలారం, చీమన్‌పల్లి తదితర గ్రామాల్లో అయో ధ్య రాముల వారి అక్షింతలను శనివారం పంపిణీ చేశారు. గ్రామాల్లో ఇంటింటికి తిరుగుతు అక్షిం తలతో పాటు అయోధ్య రామాలయ చిత్ర పటం, కరపత్రాలను నిర్వాహకులు పంపిణీ చేశారు.

**డిచ్‌పల్లి:** అయోధ్య శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం శ్రీరామ పూజిత అక్షిం తలను డిచ్‌పల్లి మండల కేంద్రంతో పాటు సాంపల్లి గ్రామంలో ఇంటింటికీ పంపిణీ చేశారు. కార్యక్ర మంలో ట్రస్ట్ సభ్యులు, భక్తులు ఉన్నారు.



### ఎమ్మెల్యే కోసం ‘కాలినడకన తిరుమలకు’



**సుభాష్‌నగర్:** నిజామా బాద్ అర్బన్ ఎమ్మెల్యేగా ధన్‌పాల్ సూర్యనారా యణ గెలవాలని గతంలో బీజేపీ నాయకుడు మఠం పవన్, ఆయన కూతురు నందిక తిరుమల శ్రీవారికి మొక్కు మొక్కుకున్నారు. ఎన్నికల్లో ధన్‌పాల్ గెలవ డంతో అలిపిరి నుంచి తిరుమల తిరుపతి దేవ స్థానం వరకు పవన్, ఆయన కూతురు నందిక కాలి నడనక వెళ్లి శనివారం మొక్కు తీర్చుకున్నారు. వారు మాట్లాడుతూ.. వేంకటేశ్వరుని కృపతోనే తమ నాయకుడు గెలిచాడని పేర్కొన్నారు.

### వెనకబడిన విద్యార్థులపై శ్రద్ధ చూపాలి

**నిజామాబాద్‌అర్బన్:** చదువులో వెనుకబడిన విద్యా ర్థులను గుర్తించి వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించడంతోపాటు ప్రత్యేకంగా శిక్షణ ఇవ్వాలని అధ్యాపకులను డీఐఈవో రఘురాజ్ ఆదే శించారు. నగరంలోని బాలికల ప్రభుత్వ జూని యర్ కళాశాలలో శనివారం అకాడమిక్ సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. రానున్న ఇంటర్ ప్రాక్టికల్ పరీక్ష లలో, వార్షిక పరీక్షల్లో విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించేలా బోధన చేయాలని ఆదేశించారు. ప్రిన్సి పాల్ నుస్రత్ జహాన్, అధ్యాపకులు ఉన్నారు.

# సామాజిక సేవలు అభినందనీయం



పాఠశాలకు చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే ధన్‌పాల్, జోస్ ఆలుక్కాస్ ప్రతినిధులు

**నిజామాబాద్ సిటీ:** జోస్ ఆలుక్కాస్ జ్యువెలరీ షోరూం సామాజిక బాధ్యతగా సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ అన్నారు. జిల్లా కేంద్రం లోని జోస్ ఆలుక్కాస్ జువెలరీ షోరూం ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా శనివారం అర్బన్ ఎమ్మెల్యే, మేయర్ నీతూకిరణ్ జ్యోతి ప్రజల్వన చేసి కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. ఈసందర్భంగా జోస్ ఆలుక్కాస్ ఫౌండేషన్ సీఎస్ ఆర్ నిధులు రూ.2,41,338ల చెక్కును నస్రుల్లా బాద్ మండలం బొమ్మన్‌దేవుపల్లి ప్రభుత్వ పాఠశా లలో మౌలిక సదుపాయాల ఏర్పాటు కోసం హెచ్ ఎం, ప్రతినిధులకు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. షోరూం ప్రారంభించిన కొద్ది నెలల్లోనే రూ. 30 లక్షల వ్యయంతో ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి రోగుల తరలింపునకు ఏసీ బస్సును బహూకరించడం వారి సామాజిక బాధ్య తను గుర్తు చేస్తుందన్నారు. జీజీహెచ్ సూపరింటెం డెంట్ డాక్టర్ ప్రతిమారాజ్, బ్రాంచ్ మేనేజర్ స్మితీ ష, కార్పొరేటర్ బైకన్ సుధామధు, కార్పొరేటర్ మాస్టర్ శంకర్, నాయకులు నాగోల్ల లక్ష్మీనారా యణ, బ్రాంచ్ అసిస్టెంట్ మేనేజర్ అలెక్స్, అకౌం ట్స్ మేనేజర్ సజేష్, పీఆర్‌ఓ నరేందర్, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు మోటూరి మురళి గుప్తా, మహంకాళి విజయ్ కుమార్ గుప్తా పాల్గొన్నారు.

# భూ సమస్యను పరిష్కరించాలి



ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేస్తున్న రైతులు

**నిజామాబాద్ రూరల్:** తమ భూ సమస్యను పరిష్క రించాలని మండలంలోని సారంగాపూర్ గ్రామాని కి చెందిన రైతులు శనివారం రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే నివాసంలో రైతులు తమ గోడును ఎమ్మెల్యేకు వినిపించారు. 2002లో సారంగాపూర్ సబ్‌జైల్ ఏర్పాటు కోసం సర్వేనెంబర్ 72లో 50 ఎకరాల భూమిని ప్రభుత్వం తీసుకుందని, దానికి బదులు 101/1 సర్వే నెంబరు 12 మందికి 30 గుంటల చొప్పున భూమి ఇచ్చారని పేర్కొన్నారు. ఇటీవల 101/1 సర్వే నెంబరు గల భూమిని సర్వే నిర్వహించగా 92, 47 సర్వేనెం బర్లుగా మారిందని మండల సర్వేయర్ రిపోర్టును అందించారని అన్నారు. వెంటనే ఇట్టి భూమిని రెవెన్యూ రికార్డులో నమోదు చేయాలని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే స్పందించి, అధికారులతో మాట్లాడారు. సమస్యను అతి త్వరలోనే పరిష్కరి స్తారని రైతులకు హామీ ఇచ్చారు.

**టీచర్ల సమస్యలు పరిష్కరించండి..**

**నిజామాబాద్‌అర్బన్:** మోడల్ స్కూల్ ఉపాధ్యా యుల సమస్యలు పరిష్కరించాలని బీసీ ఉపాధ్యా య సంఘం ప్రతినిధులు శనివారం ఎమ్మెల్యే భూ పతిరెడ్డికి వినతిపత్రం అందజేశారు. సంఘం జిల్లా అధ్యక్షుడు వినోద్‌కుమార్, రవికుమార్, మోహన్, సతీష్, గంగాప్రసాద్, సాయిలు, గాంధీ ఉన్నారు.

**కాంగ్రెస్ పార్టీలో చేరిక**

**డిచ్‌పల్లి:** మండలంలోని మెంట్రాజ్‌పల్లి ఎంపీటీసీ దుంపల సౌమ్యసుధీర్, బంజారా సేవా సంఘం నాయకులు మదన్‌లాల్, చంద్రునాయక్, బక్కన్న, అర్జున్‌రెడ్డి శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే భూపతిరెడ్డి పార్టీ కండువాలు వేసి, కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. ఎంపీటీసీ సీహెచ్‌న ర్సయ్య, మాజీ ఎంపీపీ కంచెట్టి, సీనియర్ నాయకు లు ఆనంద్, పాలసాని, డాక్టర్ షాదుల్లా, బుచ్చిలిం గం, చిటికెల చిన్నారెడ్డి, అంబర్‌సింగ్ పాల్గొన్నారు.

### స్కావెంజర్లను నియమించాలి

**నిజామాబాద్‌అర్బన్:** ప్రభుత్వ బడుల్లో స్కావెంజ ర్లను నియమించాలని తపస్ రాష్ట్ర అధ్యక్షుడు కను గంటి హనుమంత్‌రావు అన్నారు. నగరంలో శని వారం నిర్వహించిన సంఘ సమావేశంలో ఆయన పాల్గొని, మాట్లాడారు. ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలన్నారు. సంఘ ప్రతిని ధులు నవాత్ సురేష్, విష్ణువర్ధన్‌రెడ్డి, బట్టు బద్రీ నాథ్ తదితరులు పాల్గొన్నారు

### జాతీయస్థాయి పోటీలకు ఎంపిక

**డిచ్‌పల్లి:** ధర్మారం(బి) గురుకుల బాలికల పాఠశా ల/కళాశాల విద్యార్థిని దీవ జాతీయస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ సంగీత శనివారం తెలిపారు. ఈసందర్భంగా దీపను ప్రిన్సి పాల్, అధ్యాపకులు ఫిజికల్ డైరెక్టర్ నీరజరెడ్డి, పీఈటీ జోత్స్న, దమయంతి అభినందించారు.

**రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలకు..**

**సిరికొండ:** మండల కేంద్రంలోని జెడ్పీ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలకు ఎంపికైనట్లు హెచ్‌ఎం సతీష్‌కుమార్, ఫిజికల్ డైరెక్టర్ అబ్బయ్య తెలిపారు. శనివారం ఎంపికైన విద్యార్థులు నవ్య, అక్షయ, లహరి, పావని, జస్సిక, నిత్యశ్రీ, స్టాండ్ బైగా వైష్ణవి, నిశాంత్, విశాల్, మణిచరణ్, అక్షయ్ లను వారు అభినందించారు. ఉపాధ్యాయులు మో తీలాల్, గంగాధర్, యూసుఫ్‌ఖాన్, సునీత, అన్న పూర్ణ, జమున, రాజమణి, సాయికిరణ్ ఉన్నారు.

### నేడు రాయితీ ఆరోగ్య సేవలపై సదస్సు

**నిజామాబాద్ సిటీ:** నగరంలోని గీతాభవన్‌లో ఆది వారం మధ్యాహ్నం ‘బ్రాహ్మణ కుటుంబాలకు రా యితీ ఆరోగ్య సేవల’పై అఖిల భారతీయ భగవద్గీ త కేంద్ర ప్రచార మండలి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు బ్రాహ్మణ ప్రతినిధి యుగంధర్ ఒక ప్రకటనలో తెలిపారు. బ్రాహ్మణ సోదర, సోదరిమణులు హాజరై సదస్సును విజయ వంతం చేయాలన్నారు. వివరాలకు, పేర్ల నమో దుకు 9848867644ను సంప్రదించాలన్నారు.

### రీ అడ్మిషన్‌కు అవకాశం

**నిజామాబాద్‌అర్బన్:** నగరంలోని గిరిరాజ్ ప్రభుత్వ కళాశాలలో ఈ ఏడాది డిగ్రీ 2, 4, 6 సెమిస్టర్లలో రీఅడ్మిషన్ కోసం ఫిబ్రవరి 10 వరకు అవకాశం ఉం దని కళాశాల ప్రిన్సిపాల్ రామ్మోహన్‌రెడ్డి ఒక ప్రకట నలో తెలిపారు. బీఎ, బీకాం, బీబీఏ, బీఎస్సీ, సెమిస్టర్లు పూర్తిచేసిన వారు తదుపరి సెమిస్టర్ చదవని వారు అర్హులు అని పేర్కొన్నారు. ఆసక్తిగల వారు కళాశాలలో సంప్రదించాలన్నారు.

### కూరగాయల ధరలు (రూ.)

| | హోల్‌సేల్ | రిటైల్ | | హోల్‌సేల్ | రిటైల్ |
|---|---|---|---|---|---|
| టమాట | 20 | 40 | గాజరుగడ్డ | 45 | 60 |
| బెండకాయ | 70 | 100 | పచ్చిమిర్చి | 50 | 75 |
| జీరకాయ | 60 | 90 | దోసకాయ | 25 | 50 |
| దొండకాయ | 45 | 60 | ఆలుగడ్డ | 18 | 30 |
| బీర్నిసుకాయ | 30 | 70 | గోబిగడ్డ | 25 | 50 |
| కాకరకాయ | 60 | 80 | గోబిపువ్వు | 40 | 60 |
| వంకాయ | 60 | 90 | బీట్‌రూట్ | 30 | 60 |
| పాలకూర | 25 | 50 | కరివేపాకు | 60 | 80 |
| మెంతికూర | 30 | 50 | చామగడ్డ | 50 | 70 |
| కొత్తిమీర | 30 | 50 | గోరుచిక్కుడు | 50 | 70 |
| పుదీనా | 50 | 80 | చిక్కుడుకాయ | 60 | 80 |
| క్యాప్సికం | 50 | 80 | | | |

– సుభాష్‌నగర్

### బంగారం ధరలు (10గ్రాములు)

| | | | |
|---|---|---|---|
| 24 క్యారెట్స్ | 63,900 | వెండి (కిలో) | 76,200 |
| 22 క్యారెట్స్ | 58,922 | | |

– నిజామాబాద్ బిజినెస్

### వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



**ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)**

| | |
|---|---|
| స్క్రీన్-2 | డెవిల్(తెలుగు) 10.45, 4.35 |
| | హాయ్ నాన్న(తెలుగు) 1.35 |
| | సలార్(తెలుగు) 7.20, 10.40 |
| స్క్రీన్-3 | సలార్(తెలుగు) 1.25, 4.35 |
| | డెవిల్(తెలుగు) 7.45, 10.40 |

**పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)**

| | |
|---|---|
| స్క్రీన్-1 | సలార్(తెలుగు)11.00,2.35,6.10, 9.45 |
| స్క్రీన్-2 | సలార్(హిందీ) 11.05, 6.40, 10.15 |
| | యానిమల్(హిందీ) 2.40 |
| స్క్రీన్-3 | డంకీ(హిందీ) 12.40, 7.15 |
| | హాయ్ నాన్న(తెలుగు) 4.00, 10.35 |
| స్క్రీన్-4 | డెవిల్(తెలుగు) 12.50, 10.10 |
| దేవి | డెవిల్(తెలుగు) |
| నటరాజ్ | సలార్(హిందీ) |
| లలితామహల్ | హాయ్ నాన్న(తెలుగు) |
| విజయ్ | సలార్(తెలుగు) |

## సంక్షిప్తం

**జామెట్రీ బాక్సుల అందజేత**

**ఇందల్వాయి:** మండలంలోని ఎల్లారెడ్డిపల్లె జెడ్పీస్కూల్‌లో శనివారం శ్రీరామా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు జామెట్రీ బాక్సులను అందజేశారు. సంస్థ అధ్యక్షుడు తంగళ్లపల్లి శ్రీనివాస్, కోశాధికారి రాంమోహన్, హెచ్‌ఎం చంద్రశేఖర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**ఆర్థికసాయం..**

**మోపాల్(నిజామాబాద్‌రూరల్):** ఇద్దరు నిరుపేద ఇంటర్ విద్యార్థులకు శనివారం బోర్గం(పి) మోటాటిరెడ్డి సంఘం ఆధ్వర్యంలో రూ.10వేల చొప్పున ఆర్థికసాయం చేశారు. సంఘ ప్రతినిధులు మధుసూదన్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, గోపా ల్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, లక్‌పతిరెడ్డి, సుదర్శన్‌రెడ్డి, శివప్రసాద్ రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ఎర్రన్న, రమేష్‌రెడ్డి పాల్గొన్నారు.

**న్యాయం చేయండి**

**నిజామాబాద్‌నాగారం:** తమ భూమిని కాజేసిన డొంకేశ్వర్ గ్రామానికి చెందిన కుంట రాములు, లక్ష్మణ్, ఎంపీటీసీ శ్రీ కాంత్‌పై చర్యలు తీసుకొని, న్యాయం చేయాలని నందిపేట మండలం బజార్ కొత్తూరు గ్రామానికి చెందిన గంట చిన్ను బాయి, కుమారుడు సాయిలు కోరారు. ఈమేరకు వారు శనివారం నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడారు. ఇటీవల తమ ఇంటిపై దాడి చేశారని, పోలీసులకు ఫిర్యాదు చేస్తే చం పి వేస్తామని బెదిరించారని వాపోయారు. తమకు న్యాయం చేయాలని బాధితులు కోరుతున్నారు.

**చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి**

**నిజామాబాద్‌అర్బన్:** ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో ఈనెల 12న ని ర్వహించనున్న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయా లని సంఘ నాయకులు పేర్కొన్నారు. నగరంలో శనివారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. నాయకులు విశా ల్, దీపిక, గణేష్, సందీప్, బాబురావు, వరదరాజ్ ఉన్నారు.

**నియామకం**

**నిజామాబాద్‌అర్బన్:** జాతీయ బీసీ సంక్షేమ సంఘం పట్టణ ఉపాధ్యక్షుడిగా సుభాష్‌పద్మ నియమితులయ్యారు. సంఘం జిల్లా అధ్యక్షుడు నాగరాజు, ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవంత్, నాయకులు పోతంకర్ లక్ష్మీనారా యణ శనివారం వారికి నియామకపత్రం అందజేశారు.

**విద్యార్థులకు అభినందన**

**సిరికొండ:** ఈ అభ్యాస్, ట్రస్మా ఆధ్వర్యంలో నిర్వహించిన సైంటిఫిక్ అప్టిట్యూడ్ టెస్ట్ (సాట్)–2023లో సిరికొండ సత్యశోధక్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. శని వారం ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ఎంపీడీవో లక్ష్మీప్ర సాద్ అభినందించారు. ప్రిన్సిపాల్ నర్సయ్య పాల్గొన్నారు.

**ఇందల్వాయి:** మెదక్ జిల్లా నర్సాపూర్‌లో ఇటీవల జరిగిన కల్చరల్ పోటీల్లో ఇందల్వాయి గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చినట్లు ప్రిన్సిపాల్ శ్రీలత తెలిపారు. సదరు విద్యార్థులను శనివారం పాఠశాల ఉపా ధ్యాయులు అభినందించారు.

**హిందీ ఉపాధ్యాయుల సమావేశం**

**సిరికొండ:** మండల కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో శనివారం సిరికొండ, ధర్పల్లి మండలాల హిందీ ఉపాధ్యాయులు సమావేశం నిర్వహించారు. ఉన్నతి, లక్ష్య కార్యక్రమ అనుసా రంగా ప్రశ్నపత్రాలను రూపొందించారు. గంగాధర్, శాంత సాయికుమార్, రాజు, ఉమాగౌరి తదితరులు పాల్గొన్నారు.

## క్లుప్తంగా

### ఎమ్మెల్యే ధన్‌పాల్‌కు సన్మానం



సుభాష్‌నగర్: అయోధ్య శ్రీరామ మందిరం ప్రారంభోత్సవ కమిటీ తెలంగాణ కో కన్వీనర్‌గా నియమితులైన అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణను మంచాల శంకరయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం సన్మానించారు. ట్రస్ట్ చైర్మన్ మంచాల జ్ఞానేందర్, అయ్యప్ప స్వాములు ఆగమయ్య, లాభిశెట్టి శ్రీనివాస్, సుదర్శన్, రత్నం, రవి, శ్రీధర్, నర్సారెడ్డి పాల్గొన్నారు.

### ఆర్థికసాయం



సిరికొండ: మండలంలోని గడ్కోల్‌లో ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన ఆటో డ్రైవర్ ఇస్మాయిల్ కుటుంబ సభ్యులకు గ్రామానికి చెందిన కలిగోట నర్సారెడ్డి చేయూతనందించారు. శుక్రవారం మృతుడి భార్యకు రూ.10 వేల నగదు, 50 కిలోల బియ్యం అందచేశారు. మాజీ ఎంపీటీసీ గొల్ల లింబాద్రి, ఇమామ్, కట్ట చిన్న సాయన్న పాల్గొన్నారు.

ఇందల్వాయి: మండలంలోని తిర్మన్‌పల్లి గ్రామానికి చెందిన ముస్తక్ అనారోగ్యంతో ఇటీవల చనిపోయారు. పేద కుటుంబం కావడంతో మాజీ ఎంపీటీసీ ఇమ్మడి గోపి ముదిరాజ్ రూ.పది వేలు ఆర్థిక సహాయం, 50 కేజీల బియ్యం అందజేశారు.

### యూనివర్సిటీ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం



తెయూ(డిచ్‌పల్లి): తెలంగాణ యూనివర్సిటీ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని వర్సిటీ ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడు కొమిరె శ్రీశైలం అన్నారు. శుక్రవారం తెయూ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఆవరణలో ఆయన మాట్లాడారు. యూనివర్సిటీ అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు, బోధన, బోధనేతర సిబ్బంది కొరత, వర్సిటీ అధికారుల అవినీతి, నిధుల దుర్వినియోగం తదితర సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లనున్నట్లు తెలిపారు. చౌదరిపల్లి మహేష్, రాజేందర్, సాగర్ నాయక్ పాల్గొన్నారు.

### నియామకం



సుభాష్‌నగర్: విశ్వహిందూ పరిషత్‌తోపాటు బజరంగ్ దళ్‌లో పలువురికి వీహెచ్‌పీ తెలంగాణ ప్రాంత సంఘటన మంత్రి ముడుపు యాదిరెడ్డి శుక్రవారం బాధ్యతలు అప్పగించారు. వీహెచ్‌పీ నగర అధ్యక్షుడిగా కొడిమాల శ్రీనివాస్, నగర కార్యదర్శిగా రాంప్రసాద్ చటర్జీ, సహ కార్యదర్శిగా గాదె సతీష్, బజరంగ్‌దళ్ జిల్లా సహ సంయోజక్‌గా మహేష్, నగర అధ్యక్షుడిగా అఖిల్, సురక్ష ప్రముఖ్‌గా ఎండల సాయి, నగర సత్సంగ్ ప్రముఖ్‌గా మహేందర్ వర్మను నియమించారు. కార్యక్రమంలో ఇందూరు విభాగ్ కార్యదర్శి తమ్మల కృష్ణ, జిల్లా అధ్యక్షుడు దినేష్ ఠాకూర్, కార్యదర్శి గాజుల దయానంద్, సహ కార్యదర్శి దాత్రిక రమేష్ తదితరులు పాల్గొన్నారు.

### బీఎల్‌పీ నగరాధ్యక్షుడిగా అజయ్



ఖలీల్‌వాడి: బహుజన లెఫ్ట్ పార్టీ నగర అధ్యక్షుడిగా అజయ్ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దండి వెంకట్ శుక్రవారం నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా దండి వెంకట్ మాట్లాడుతూ.. బహుజనులకు రాజ్యాధికారమే తమ లక్ష్యమన్నారు. సబ్బని లత, కె మధు, గీతాంజలి, దండు జ్యోతి, టి రాజు, సహదేవ్, ఎస్ హరీష్ పాల్గొన్నారు.

### ఉచిత దంత వైద్య శిబిరం



నిజామాబాద్ నాగారం: స్నేహ సొసైటీలో ఉచిత దంత వైద్య శిబిరాన్ని మేఘన దంత వైద్య కళాశాల ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. వైద్యుడు రత్నాదిత్యా మాట్లాడుతూ.. దంతాల ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. అనంతరం పరీక్షలు నిర్వహించి ఉచితంగా పేస్ట్, బ్రష్‌లు, మందులు అందజేశారు. స్నేహ సొసైటీ కార్యదర్శి సిద్దయ్య, ప్రిన్సిపాల్ జ్యోతి, వైద్యులు అనూష, కవిత పాల్గొన్నారు.

# పైసలిస్తేనే చెత్త తరలింపు!

- శానిటేషన్‌లో కొంతమంది నిర్వాకం
- పట్టించుకోని అధికారులు
- డ్రెయినేజీల్లో చెత్త పడేస్తున్న దుకాణాదారులు

నిజామాబాద్‌నాగారం: కార్పొరేషన్ పరిధిలో చెత్త తరలింపులో కొంత మంది సిబ్బంది వసూళ్లకు పాల్పడుతున్నారు. తమకు మాముళ్లు ఇస్తేనే చెత్త తీసుకుపోతున్నారు. లేదంటే అలాగే వదిలేస్తున్నారు. నగరంలో ఆరు జోన్‌లున్నాయి. మొత్తం 25వేల నుంచి 30వేల వరకు వ్యాపార వాణిజ్య సంస్థలున్నాయి. ప్రతి నిత్యం దుకాణాల నుంచి చెత్తను మున్సిపల్ వాహనాల్లో తీసుకెళ్లాలి. ఇందుకోసం ప్రతినెల దుకాణాదారులు తమ దుకాణాన్ని బట్టి రూ.100 నుంచి రూ.నాలుగు వేలు, ఆపైన యూజర్ చార్జీలు చెల్లించాలి. మున్సిపల్ శాఖకు ప్రతి నెల సుమారు రూ.20 లక్షల వరకు యూజర్ చార్జీలకు సంబంధించి ఆదాయం రావాల్సి ఉంది. అయితే కొంత మంది సిబ్బంది యూజర్ చార్జీలతో పాటు మాముళ్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు.

**నచ్చిన వస్తువులు ఇవ్వాల్సిందే..**

నగరంలోని జోన్‌లకు సంబంధించి శానిటేషన్ ఇన్‌స్పెక్టర్‌తో పాటు, సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, కిందిస్థాయిలో ఒక్కో డివిజన్‌కు జవాన్‌లున్నారు. చెత్తను తరలించడానికి వాహనాలు, కార్మికులున్నారు. అయితే కొంతమంది శానిటేషన్ అధికారులకు ప్రతి నెల ముడుపులు ఇస్తేనే దుకాణాల నుంచి చెత్తను తలిస్తున్నారు. జోన్-2 పరిధిలోని వినాయక్‌నగర్‌లో శానిటేషన్ అధికారులకు ముడుపులతో పాటు నచ్చిన వస్తువులు, తినుబండరాలు ఇవ్వాల్సిందే..



నగరంలోని వినాయక్‌నగర్‌లో ఓ స్వీట్‌హోమ్ నిర్వాహకుడు ప్రతి నెల చెత్త తరలింపు కోసం యూజర్ చార్జీలు చెల్లిస్తున్నారు. అయినా సరే అదనంగా తనకు మాముళ్లు ఇవ్వాల్సిందేనంటు శానిటేషన్‌కు సంబంధించిన కిందిస్థాయి అధికారి హుకుం జారీ చేశాడు. దుకాణం సక్రమంగా నడవడం లేదని తాను ఇవ్వలేనని చెప్పిన వినిపించుకోలేదు. దీంతో వారం రోజులుగా చెత్త తీసుకెళ్లడం లేదని దుకాణదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. చెత్తను అలాగే డబ్బాల్లో వేసి ఉంచామన్నారు.



పూలాంగ్ వాగులో చెత్తాచెదారం

లేదంటే రోజుల తరబడి చెత్తను ముట్టనివ్వరు. ఎవరైనా కార్మికులు చెత్తను తరలిస్తే ఇక అంతే సంగతులు. నగరంలోని మిగతా జోన్‌లలోనూ ఇదే పరిస్థితి ఉంది.

**చెత్తతో నిండుతున్న పూలాంగ్**

చెత్త తరలింపు కోసం కిందిస్థాయి అధికారుల వసూళ్లు భరించలేక కొందరు దుకాణాదారులు నేరుగా పూలాంగ్ వాగులో చెత్తను పడేస్తున్నారు. దీంతో వాగు అధ్వానంగా మారుతోంది. మరికొంతమంది రాత్రుల్లో డ్రెయినేజీ, చిన్న చిన్న కాలువల్లో చెత్తను పడేస్తున్నారు. యూజర్ చార్జీలు కట్టినా ఈ అక్రమ వసూళ్లతో పాటు వస్తువులు ఇవ్వకున్నా చెత్తను తీసుకెళ్లడం లేదని దుకాణాదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చెత్త రెండు రోజులు ఉంటేనే కంపు కొడుతోందని, దీంతో చేసేదేమీ లేక ఎక్కడ పడితే అక్కడ పడేస్తున్నామని దుకాణాదారులు చెబుతున్నారు. కార్పొరేషన్‌లో శానిటేషన్ విభాగం అస్తవ్యస్తంగా మారినా అధికారులు పట్టించుకోవడం లేదు. ఇన్‌చార్జి అధికారి ఉండడంతో పర్యవేక్షణ అంతంతే మాత్రంగానే ఉంది. ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని నగరవాసులు కోరుతున్నారు.

**మా దృష్టికి రాలేదు**

చెత్తను తరలించడానికి యూజర్ చార్జీలు చెల్లించాలి. చెత్త తరలింపు కోసం అక్రమంగా డబ్బులు వసూళ్లు చేస్తున్నట్లు నా దృష్టికి రాలేదు. ఎవరైనా అక్రమంగా వసూళ్లు చేస్తే చర్యలు తీసుకుంటాం.
– సాజీద్‌అలీ, ఇన్‌చార్జి ఎంహెచ్‌వో

# ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు



మాట్లాడుతున్న రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి

సిరికొండ: కాంగ్రెస్ పాలనలో పార్టీలు, కులాలు, మతాలకతీతంగా ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందిస్తామని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి పేర్కొన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత తొలిసారి మండల పర్యటనకు వచ్చిన ఆయనకు పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. తాటిపల్లి హనుమాన్ ఆలయంలో ఎమ్మెల్యే పూజలు చేశారు. తాటిపల్లి, చీమన్‌పల్లి గ్రామాల్లో విజయోత్సవ సభల్లో మాట్లాడారు. అనంతరం మండల కేంద్రంలో ప్రజాపాలనలో పాల్గొని మాట్లాడుతూ.. సోనియాగాంధీ హామీ ఇచ్చిన మేరకు ప్రభుత్వం ఏర్పడిన రెండు రోజుల్లోనే ఆరు గ్యారంటీల్లో రెండింటిని అమలు చేశామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చిందని విమర్శించారు. మాజీ ఎమ్మెల్యే తన ఆస్తులు పెంచుకున్నాడే తప్ప సొంత మండలమైన సిరికొండను ఏమాత్రం అభివృద్ధి చేయలేదని ఆరోపించారు. మండల కేంద్రంలో నెలకొన్న ఇందిరమ్మ ఇళ్ల స్థలాల పంపిణీ సమస్యను త్వరలోనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ మండలాధ్యక్షుడు బాకారం రవి, డీసీసీ ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి, ఎర్రన్న, చందర్‌నాయక్, కుందేళ్ల శ్రీనివాస్, దేగాం సాయన్న, బాకారం సంతోష్, నరేష్, మహేష్‌రెడ్డి, సురేష్‌రెడ్డి, మల్లేష్, సల్ల రాజారెడ్డి, మండల ప్రత్యేకాధికారి నాగారావు, ఎంపీడీవో లక్ష్మీప్రసాద్, తహసీల్దార్ రవీందర్‌రావు పాల్గొన్నారు.

## క్యాలెండర్ ఆవిష్కరణ



ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే భూపతిరెడ్డి

నిజామాబాద్ అర్బన్: ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్‌ను రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి శుక్రవారం క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రామచందర్ గైక్వాడ్, భూషణ్, మోతె సాయన్న, నాంది సుశీల్ కుమార్, సాయిలు, శివానంద్, వికాస్ పాల్గొన్నారు.



మోటాటిరెడ్డి కల్యాణ మండపం క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న సంఘం నాయకులు

మోపాల్: నగర శివారులోని బోర్గాం(పి)లోగల మోటాటిరెడ్డి కల్యాణ మండపం ఆధ్వర్యంలో ముద్రించిన క్యాలెండర్‌ను శుక్రవారం ఆవిష్కరించారు. సంఘం అధ్యక్షుడు చామకూర మధుసూదన్ రెడ్డి, ఈగ గోపాల్‌రెడ్డి, ఈగ సుధాకర్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, లక్‌పతిరెడ్డి, రవీందర్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి, ఈగ శివప్రసాద్‌రెడ్డి, చామకూర శ్రీనివాస్‌రెడ్డి, ఎర్రన్న, శ్రీనివాస్‌రెడ్డి, ఈగ రమేష్‌రెడ్డి, సందగిరి విక్రంరెడ్డి పాల్గొన్నారు.

# ఇంటింటికీ అయోధ్య అక్షింతల పంపిణీ



ఎమ్మెల్యే ధన్‌పాల్‌కు అక్షింతలు అందజేస్తున్న వీహెచ్‌పీ, శ్రీరామ తీర్థ క్షేత్ర ట్రస్ట్ ప్రతినిధులు

సాక్షి, నెట్‌వర్క్: అయోధ్య శ్రీరాముడి పూజిత అక్షింతలను ఇంటింటికి పంపిణీ చేస్తున్నారు. హిందూ సంఘాల నాయకులు, శ్రీరామ తీర్థ క్షేత్ర ట్రస్ట్ ప్రతినిధులు భక్తులకు అక్షింతలను అందజేస్తున్నారు. అక్షింతలతో పాటు శ్రీ రాముడి ఫొటో, 22న పూజ జరుపుకునే విధానం పత్రాన్ని అందజేశారు.



మహాలక్ష్మీనగర్ కాలనీలో..



గంగాస్థాన్‌ఫేస్-2లో..



గడ్కోల్‌లో ..



ఘన్‌పూర్‌లో ..

## 22న దీపాలు వెలిగించాలి

సుభాష్‌నగర్: అయోధ్యలోని శ్రీరామమందిర ప్రారంభోత్సవం సందర్భంగా జనవరి 22న ఇంట్లో ఐదు దీపాలు వెలిగించాలని, ప్రత్యేక పూజలు చేయాలని విశ్వహిందూ పరిషత్ తెలంగాణ ప్రాంత సంఘటన మంత్రి ముడుపు యాదిరెడ్డి సూచించారు. శుక్రవారం నగరంలోని వీహెచ్‌పీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో తెలంగాణ ప్రాంత శ్రీరామ తీర్థ క్షేత్ర ట్రస్ట్ కన్వీనర్ ఘనపురం రాజేశ్వర్‌రెడ్డితో కలిసి ఆయన మాట్లాడారు. అంతకుముందు అయోధ్య శ్రీరాముడి అక్షింతల విశిష్టత, పూజలు ఏ విధంగా చేయాలో వివరించారు. 500 ఏళ్లు పోరాడిన తర్వాత అయోధ్యలో రామమందిరాన్ని నిర్మించుకున్నామని తెలిపారు. ఎందరో మహానుభావుల ప్రాణ త్యాగాల ఫలితంగా రామమందిరాన్ని నిర్మించుకుంటున్నామని పేర్కొన్నారు.

## కవి తొగర్ల సురేష్‌కు సన్మానం



నిజామాబాద్ సిటీ: ప్రముఖ కవి, ఏఎస్సై తొగర్ల సురేష్‌ను గూపన్‌పల్లి మున్నూర్‌కాపు సంఘం సభ్యులు శుక్రవారం సన్మానించారు. సంఘం అధ్యక్షుడు మాంతం లక్ష్మణ్ మాట్లాడుతూ సురేష్ 28 పుస్తకాలు రచించటం గొప్ప విషయమన్నారు. శశి, బాగన్న, జనార్దన్, నారాయణ, నవీన్, ప్రదీప్, రాజన్న, రాజు,రాజేశ్వర్,సంజీవ్, రవి పాల్గొన్నారు.

## దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదు ప్రారంభం



మోపాల్: మండలంలో ప్రజాపాలన కార్యక్రమం ద్వారా స్వీకరించిన దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ శుక్రవారం ప్రారంభమైంది. శుక్రవారం నాటికి 10,700 దరఖాస్తులు వచ్చాయని, వాటిని మండల పరిషత్ కార్యాలయంలో 15 కంప్యూటర్ల ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నామని ఎంపీడీవో లింగం నాయక్ తెలిపారు. 30 మంది సిబ్బంది రెండు షిఫ్టుల్లో ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ చేపడుతారని, ఈనెల 17వ తేదీలోపు తప్పులేకుండా అన్ని దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీవో ఇక్బాల్, పంచాయతీ కార్యదర్శులు, కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

## బీఎస్‌టీ ఆవిర్భావ దినోత్సవం

నిజామాబాద్ సిటీ: భారత్ స్వాభిమాన్ ట్రస్ట్ ఆవిర్భావ దినోత్సవాన్ని శుక్రవారం జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. బీఎస్‌టీ జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణగౌడ్, పతంజలి యోగా సమితి అధ్యక్షుడు బుచ్చన్న, అధ్యక్షుడు అబ్బాయి లింబాద్రి, గంజి సాయన్న పాల్గొన్నారు.



# విద్యార్థులకు అర్థమయ్యేలా బోధించాలి






కోటగల్లి పాఠశాలలో మాట్లాడుతున్న ఎంఈవో రామారావు, ధనంబండ తండాలో ఏఎంవో వనిత

నిజామాబాద్ అర్బన్: విద్యార్థులకు అర్థమయ్యేలా బోధించాలని నిజామాబాద్ ఎంఈవో రామారావు అన్నారు. శంకర్ భవన్(కోటగల్లి) ఉన్నత పాఠశాలలో జరుగుతున్న కాంప్లెక్స్ ముగింపు సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. విద్యాశాఖ ప్రవేశపెట్టిన ఎఫ్ఎల్ఎన్, ఉన్నతి కార్యక్రమాలు విజయవంతం చేయాలన్నారు. ప్రతి పాఠ్యాంశానికి సంబంధించి టీఎల్ఎంను ఉపయోగించి బోధించాలన్నారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి సాయిరెడ్డి, కాంప్లెక్స్ హెచ్ఎం వాసుదేవరావు, ఆర్పీ విద్యాసాగర్ పాల్గొన్నారు.

ధర్పల్లి: ప్రతి విద్యార్థికి బోధనాంశాలు అర్థమయ్యేలా చెప్పాలని ఏఎంవో వనిత అన్నారు. మండలంలోని ధనం బండ తండా ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం ఆయా గ్రామాల ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులతో స్కూల్ కాంప్లెక్స్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశాలను జిల్లా ఏఎంవో వనిత, ఎంఈవో శ్రీనివాసరెడ్డితో కలిసి తనిఖీ చేశారు. ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమం అమలవుతున్న తీరును తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపరిచేందుకు స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు దోహదపడతాయని పేర్కొన్నారు. ఎంఎన్‌వో రమేష్, కాంప్లెక్స్ హెచ్ఎం శశికళ, వెంకట రాజారెడ్డి పాల్గొన్నారు.

## భూ రికార్డులు ప్రభుత్వ ఆధీనంలోనే ఉండాలి




ఖలీల్‌వాడి: భూముల వివరాలు ప్రభుత్వ ఆధీనంలో ఉంటేనే భద్రంగా ఉంటాయని సీపీఐ జిల్లా కార్యదర్శి సుధాకర్ పేర్కొన్నారు. శుక్రవారం సీపీఐ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. ధరణి పోర్టల్‌ను గత ప్రభుత్వం ప్రైవేట్ సంస్థకు అప్పగించిందన్నారు. దీంతో రైతులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ధరణి పోర్టల్‌ను రద్దుచేసి ప్రభుత్వ ఆధీనంలోనే భూ రికార్డులు ఉండే విధంగా చూడాలని కోరారు. ఓమయ్య, రాజన్న, అనిల్, హనుమాన్లు, దేవేందర్, రమేష్, ఎండీ బాబు తదితరులు పాల్గొన్నారు.

## రెగ్యులర్ వీసీని నియమించాలి

భీమ్‌గల్: తెలంగాణ యూనివర్సిటీకి రెగ్యులర్ వీసీని నియమించాలని పీడీఎస్‌యూ మండల కన్వీనర్ నరసింహ ఒక ప్రకటనలో కోరారు. తెయూ, యూనివర్సిటీ ఎయిడెడ్ కళాశాలల్లో సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కరించాలని పేర్కొన్నారు. రెగ్యులర్ వీసీని నియమించి విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని కోరారు.

## క్రీడాకారులకు సన్మానం



ఖలీల్‌వాడి: రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ క్రీడల్లో రాణించిన జిల్లా క్రీడాకారులను మాజీ మంత్రి షబ్బీర్‌అలీ సన్మానించారు. శుక్రవారం నగరంలోని కాంగ్రెస్ కార్యాలయంలో జాతీయ తైక్వాండో పోటీలకు ఎంపికైన వైశాక్షి అక్షరనిధిని సన్మానించి రూ.10 వేల ఆర్థిక సహాయం చేశారు. ఉషూలో అంతర్జాతీయ మెడల్ సాధించిన పరియాభనాంను సన్మానించి రూ.10 వేలు అందించారు. కరాటే జాతీయ స్థాయిలో మెడల్ సాధించిన ఉప్పరి లాస్యప్రియను సన్మానించి, రూ.10 వేలు అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నగర అధ్యక్షుడు కేశ వేణు ఉన్నారు.

**మాజీ మంత్రికి శుభాకాంక్షలు**

నిజామాబాద్ నాగారం: మాజీ మంత్రి షబ్బీర్ అలీని ఐఎన్‌టీయూసీ, 327 యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పూదరి గంగాధర్, వేణుగోపాలరావు, ఆర్ నాంపల్లి, రవీందర్, రాజేందర్ ఉన్నారు.

## పీఎంఎఫ్ఎంఈ రుణం మంజూరు



డిచ్‌పల్లి: ప్రధానమంత్రి ఫార్మలైజేషన్ ఆఫ్ మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్‌ప్రైజెస్ స్కీమ్ (పీఎంఎఫ్ఎంఈ) పథకం ద్వారా డిచ్‌పల్లి మండలం రాంపూర్ గ్రామానికి చెందిన సమీనాకు రూ.3లక్షల రుణం మంజూరైనట్లు డీఆర్‌డీవో చందర్‌నాయక్ తెలిపారు. శుక్రవారం గ్రామ పంచాయతీ వద్ద సమీనాకు డీఆర్‌డీవో రూ.3లక్షల డీడీని అందజేశారు. చిన్న వ్యాపారాలను మరింత అభివృద్ధి చేసుకునేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ పథకం ద్వారా సహకారం అందజేస్తుందన్నారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ తారాచంద్‌నాయక్, సర్పంచ్ తిరుపతి, తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ సునీల్, ఏపీఎం రజిత, వీవో అధ్యక్షురాలు చిక్యాల మీనా, సీసీ స్వప్న పాల్గొన్నారు.

### కూరగాయల ధరలు (రూ.)

| | హోల్‌సేల్ | రిటైల్ | | హోల్‌సేల్ | రిటైల్ |
|---|---|---|---|---|---|
| టమాట | 20 | 40 | గాజరుగడ్డ | 45 | 60 |
| బెండకాయ | 70 | 100 | పచ్చిమిర్చి | 50 | 75 |
| బీరకాయ | 60 | 90 | దోసకాయ | 25 | 50 |
| దొండకాయ | 45 | 60 | ఆలుగడ్డ | 18 | 30 |
| బీర్నీసుకాయ | 30 | 70 | గోబిగడ్డ | 25 | 50 |
| కాకరకాయ | 60 | 80 | గోబిపువ్వు | 40 | 60 |
| వంకాయ | 60 | 90 | బీట్‌రూట్ | 30 | 60 |
| పాలకూర | 25 | 50 | కరివేపాకు | 60 | 80 |
| మెంతికూర | 30 | 50 | చామగడ్డ | 50 | 70 |
| కొత్తిమీర | 30 | 50 | గోరుచిక్కుడు | 50 | 70 |
| పుదీనా | 50 | 80 | చిక్కుడుకాయ | 60 | 80 |
| క్యాప్సికం | 50 | 80 | | | |

– సుభాష్‌నగర్

### బంగారం ధరలు (10గ్రాములు)

| | | | |
|---|---|---|---|
| 24 క్యారెట్స్ | 63,600 | వెండి (కిలో) | 76,100 |
| 22 క్యారెట్స్ | 58,645 | | |

– నిజామాబాద్ బిజినెస్

### మాంసం ధరలు

| | | | |
|---|---|---|---|
| చికెన్ | ధరలు (కిలోకు) | డ్రెస్డ్ | 180 |
| | | లైవ్ | 140 |
| స్కిన్‌లెస్ | 210 | మటన్ | 800 |

### వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



**ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)**

| | |
|---|---|
| స్క్రీన్-2 | డెవిల్(తెలుగు) 10.45, 4.35<br>హాయ్ నాన్న(తెలుగు) 1.35<br>సలార్(తెలుగు) 7.20, 10.40 |
| స్క్రీన్-3 | సలార్(తెలుగు) 1.25, 4.35<br>డెవిల్(తెలుగు) 7.45, 10.40 |

**పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)**

| | |
|---|---|
| స్క్రీన్-1 | సలార్(తెలుగు)11.00,2.35,6.10, 9.45 |
| స్క్రీన్-2 | సలార్(హిందీ) 11.05, 6.40, 10.15<br>యానిమల్(హిందీ) 2.40 |
| స్క్రీన్-3 | డంకీ(హిందీ) 12.40, 7.15<br>హాయ్ నాన్న(తెలుగు) 4.00, 10.35 |
| స్క్రీన్-4 | డెవిల్(తెలుగు) 12.50, 10.10 |
| దేవి | డెవిల్(తెలుగు) |
| నటరాజ్ | సలార్(హిందీ) |
| లలితామహల్ | హాయ్ నాన్న(తెలుగు) |
| విజయ్ | సలార్(తెలుగు) |

## ప్రజాపాలనకు 17,045 దరఖాస్తులు



డిచ్‌పల్లి: తొలివిడత ప్రజాపాలన కార్యక్రమం శనివారంతో ముగియనుంది. గత నెల 28న ప్రజాపాలన గ్రామసభలు ప్రారంభమయ్యాయి. శుక్రవారం గ్రామసభలు ముగిసినప్పటికీ ప్రభుత్వ ఆదేశాల మేరకు శనివారం వరకు ప్రజాపాలన దరఖాస్తులు స్వీకరించనున్నారు. దరఖాస్తులను పరిశీలించి వాటిలో వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాల్సి ఉంది. డిచ్‌పల్లి మండలంలో 34 గ్రామ పంచాయతీలకు గానూ శుక్రవారం నాటికి మొత్తం 17,045 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీవో టీవీఎస్ గోపిబాబు తెలిపారు. శుక్రవారం ప్రజాపాలన సభలను డీఆర్‌డీవో చందర్‌నాయక్, ఎంపీడీవో గోపిబాబు, తహసీల్దార్ రాజేందర్ పరిశీలించారు.